© 2023 Venkatrama & Co., Official Permission Website - https://venkatramacalendar.com

# వేంకట్రామ అండ్ కో.,

Sri Sobhakritu Nama Samvatsaram

# Telugu Rasi Phalalu 2023-2024

## మేష రాశి

అశ్వని 4 పాదములు ; భరణి 4 పాదములు; కృత్తిక 1వ పాదము

ఆదాయం :- 5, వ్యయం :- 5,
రాజపూజ్యం :- 3 అవమానం:- 1

కుటుంబ ఆర్థిక పరిస్థితి సంవత్సర ద్వితీయార్ధమున మెరుగవుతుంది. ఆరోగ్యము విషయములో తగిన జాగ్రత్తలు తీసుకోవలెను. వ్యాపారస్తులకు తగిన లాభములు కలుగుతాయి. తరచు ప్రయాణములు చేస్తారు. ఆస్థి వ్యవహారములు, కోర్టు వ్యవహారములు పరిష్కారం అవుతాయి. గృహము నందు శుభకార్యక్రమములు జరుగుతాయి. కళాకారులకు తగిన ప్రోత్సాహము లభిస్తుంది. సాంకేతిక రంగము వారు అభివృద్ధి చెందుతారు. వ్యవసాయదారులు నూతన పంటలు వేయుటకు ఆసక్తి కనబరుస్తారు. బంధువర్గము వారితో జాగ్రత్తగా ఉండవలెను. ఉద్యోగము సంతృప్తికరముగా ఉంటుంది. రాజకీయ నాయకులు జాగ్రత్తగా వ్యవహరించవలెను. కాంట్రాక్టర్‌లు, ఫైనాన్స్ రంగము వారు సమయానికి ధనము అందక ఇబ్బంది పడతారు. వృత్తి, వ్యాపారముల యందు మంచి పేరు సంపాదిస్తారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదివిన మంచి ఫలితములు సాధిస్తారు. ఆధ్యాత్మిక కార్యక్రమములలో పాల్గొంటారు. సోదరులతో విభేదాలు ఏర్పడతాయి. ఉన్నత వ్యక్తులతో పరిచయాలు ఏర్పడతాయి. పురోహితులకు, పండితులకు సంఘము నందు మంచి గౌరవము లభిస్తుంది. విదేశీయానము చేసే అవకాశము ఉన్నది. వ్యవహారముల యందు జాగ్రత్తగా ఉండవలెను. ఈ సంవత్సరం ఈ రాశివారికి శుభాశుభ మిశ్రమముగా ఉంటుంది.


అన్ని హక్కులు ప్రకాశకులవి. కాపీ చేసినవారిపై © యాక్ట్ ప్రకారము చర్య తీసుకొనబడును

© 2023 Venkatrama & Co., Official Permission Website - https://venkatramacalendar.com

# వేంకట్రామ అండ్ కో.,

Sri Sobhakritu Nama Samvatsaram

# Telugu Rasi Phalalu 2023-2024



## వృషభరాశి

కృత్తి 2,3,4 పా రోహిణి 4 పాదములు
మృగ 1,2 పా

ఆదాయం :- 14, వ్యయం :- 11,
రాజపూజ్యం :- 6 అవమానం:- 1.

ఈ రాశివారికి ఈ సంవత్సరము సామాన్యముగా ఉండును. ఆదాయము పలు విధములుగా పొందుతున్నను అంతకు మించిన అనుకోని వ్యయములు, దుబారా ఖర్చులు కారణంగా ఆర్థిక సమస్యలు ఏర్పడగలవు. శుభ కార్యాచరణ ప్రయత్నములు ఆప్తులు సహకారముతో ఫలించును. వృత్తి, ఉద్యోగ వ్యాపారాదులందు నిబద్ధత అవసరము. టెక్నికల్ రంగము కొంత నిరాశాజనముగా ఉండును. వ్యవహార విషయములలో ఇతరుల సలహాలకన్న మీ ఆలోచనలను మెరుగుపరచుకొని తగిన నిర్ణయములు తీసుకొనగలరు. అన్ని రకముల స్వతంత్రవృత్తుల వారు ఆర్థికముగా వృద్ధి పొందుదురు. అనారోగ్య సమస్యలు, ఆత్మీయులతో మాట పట్టింపుల కారణంగా భేదాలు ప్రశాంతతను దూరం చేస్తాయి. వ్యవసాయపరంగా ఒడిదుడుకులుండును. విద్యార్థులు కృషి వల్ల మంచి ఫలితము పొందగలరు. కళాకారులకు ప్రోత్సాహముండును. నిలిచిపోయిన ఆర్థిక లావాదేవీలు పరిష్కారమగును. రాజకీయంగా కనీసపు విలువులు పాటించ వలసిన అవసరమున్నది.

venkatramacalendar.com

అన్ని హక్కులు ప్రకాశకులవి. కాపీ చేసినవారిపై © యాక్ట్ ప్రకారము చర్య తీసుకొనబడును

© 2023 Venkatrama & Co., Official Permission Website - https://venkatramacalendar.com

# వేంకట్రామ అండ్ కో.,

Sri Sobhakritu Nama Samvatsaram

# Telugu Rasi Phalalu 2023-2024



## మిధునరాశి

మృగ 3,4 పా, ఆర్ద్ర 1,2,3,4 పా, పున 1,2,3 పా

ఆదాయం :- 2, వ్యయం :- 11,
రాజపూజ్యం :- 2 అవమానం:- 4.

ఈ రాశివారికి ఈ సంవత్సరము అన్ని విషయములందు ఆశాజనకముగా ఉన్నను అనూహ్యముగా ఇబ్బందులు కూడ ఏర్పడగలవు. భాగస్వామ్య వ్యాపారములు ఆశాజనకంగా ఉండవు. ఆదాయము మించి ఖర్చులుండును. బంధువర్గ సహకారముతో శుభ ప్రయత్నములు సానుకూలమగును. కోర్టు వ్యవహారములు పరిష్కరించుటకు అధిక ఇబ్బందులనధిగమించవలెను. ఫైనాన్స్ రంగము వారికి ఆర్థికముగా చాలా బాగుండును. ఉద్యోగులకు బదిలీలు జరుగును. రాజకీయముగా పదవులను పదిలపరచు కొనుటకు తగిన కృషి చేయవలెను. కళాకారులకు ప్రతిభకు తగ్గ గుర్తింపు లభించదు. వ్యవసాయరంగము ఆశాజనకముగా ఉండును. విద్యార్థులు ప్రతిభతో విజయము సాధింతురు. ధార్మిక కార్యక్రమములకు ధనము వెచ్చింతురు. అప్పుడప్పుడు ఆర్థిక సమస్య లేర్పడును. ఏ పనికైనను గట్టి ప్రయత్నము చేసిన కాని ఫలితము లభించదు. ఆరోగ్యపరమైన జాగ్రత్తలు తప్పనిసరి. నూతన వస్తువులు కొనుగోలు చేయుదురు.

venkatramacalendar.com

అన్ని హక్కులు ప్రకాశకులవి. కాపీ చేసినవారిపై © యాక్ట్ ప్రకారము చర్య తీసుకొనబడును

© 2023 Venkatrama & Co., Official Permission Website - https://venkatramacalendar.com





## కర్కాటక రాశి

పునర్వసు 4వ పా, పుష్యమి 1,2,3,4 పా
ఆశ్రేష 4 పాదములు

**ఆదాయం :- 11, వ్యయం :- 8,**
**రాజపూజ్యం :- 5 అవమానం:- 4**

ఈ సంవత్సరం ఈ రాశి వారికి ఆశాజనకంగా ఉంటుంది. ఆర్థికముగా అభివృద్ధి సాధిస్తారు. భాగస్వామ్య వ్యాపారము కలసి వస్తుంది. బంధువర్గము వారి సహాయ సహకారములు లభిస్తాయి. కిరాణా, వస్త్రవ్యాపారులకు సామాన్యంగా ఉంటుంది. డాక్టర్లు, ఇంజనీర్లు తమ తమ రంగాలలో రాణిస్తారు. రాజకీయ నాయకులు జాగ్రత్తగా ఉండవలెను. వ్యవసాయదారులకు అనుకూలంగా ఉంటుంది. స్థిరాస్థులు కొనుగోలు చేసేటప్పుడు జాగ్రత్తగా వ్యవహరించవలెను. విద్యార్థులు ఉన్నత స్థితిని పొందుతారు. వృత్తి, ఉద్యోగములయందు ఆటంకాలు ఏర్పడతాయి. పండితులకు సమాజములో మంచి గౌరవము లభిస్తుంది. చిన్న చిన్న ఆరోగ్య సమస్యలు ఏర్పడతాయి. సామాజిక కార్యక్రమములో పాల్గొంటారు. ప్రారంభించిన పనులు యందు విజయం సాధిస్తారు. మానసిక చికాకులు ఏర్పడతాయి. విదేశీ ప్రయాణం చేస్తారు. ఆధ్యాత్మిక కార్యక్రమముల యందు పాల్గొంటారు.

venkatramacalendar.com

అన్ని హక్కులు ప్రకాశకులవి. కాపీ చేసినవారిపై © యాక్ట్ ప్రకారము చర్య తీసుకొనబడును

© 2023 Venkatrama & Co., Official Permission Website - https://venkatramacalendar.com

# వేంకట్రామ అండ్ కో.,

Sri Sobhakritu Nama Samvatsaram

## Telugu Rasi Phalalu 2023-2024

## సింహరాశి

మఘ 1,2,3,4 పా, పుబ్బ 1,2,3,4 పా
ఉత్తర 1వ పా

**ఆదాయం :- 14, వ్యయం :- 2,**
**రాజపూజ్యం :- 1 అవమానం:- 7.**

ఈ సంవత్సరం ఈ రాశి వారికి యోగదాయకముగా ఉంటుంది. ప్రారంభించిన పనుల యందు విజయం సాధిస్తారు. బంధుమిత్రులతో ఆనందంగా గడుపుతారు. ఇతరుల వ్యవహారములలో జోక్యం చేసుకోవడం వలన ఇబ్బందులకు గురవుతారు. విదేశీ, కోర్టు వ్యవహారములు పరిష్కారం అవుతాయి. గృహము నందు శుభ కార్యక్ర మాలు జరుగుతాయి. వ్యవసాయదారులకు రెండు పంటలు కలసి వచ్చును. విద్యార్థులు బాగా చదివిన మంచి ఫలితములను సాధిస్తారు. ఫ్యాన్సీ, కిరాణా వ్యాపారస్థులకు లాభసాటిగా ఉంటుంది. చేతవృత్తుల వారికి, కుల వృత్తుల వారికి ప్రభుత్వము నుండి తగిన సహకారం లభిస్తుంది. రాజకీయ నాయకులకు యోగవంతమైన కాలము నూతన వస్తువులు సమకూర్చుకుంటారు. సినీ రంగము వారు కళాకారులు ప్రభుత్వము నుండి సత్కారములు పొందుతారు. నూతన ఉద్యోగ ప్రయత్నాలు అనుకూలిస్తాయి. స్త్రీలకు అన్ని రంగముల యందు ప్రోత్సాహము లభిస్తుంది. సంఘము నందు గౌరవ మర్యాదలు పెరుగుతాయి. తీర్థయాత్రలు చేస్తారు. సోదరులతో విభేదాలు ఏర్పడినను సమసిపోతాయి. ఉద్యోగులు పై అధికారుల మన్ననలు పొందుతారు. ఫైనాన్స్ రంగము వారు కాంట్రాక్టర్‌లుకు ఆదాయాభివృద్ధి ఉంటుంది.


అన్ని హక్కులు ప్రకాశకులవి. కాపీ చేసినవారిపై © యాక్ట్ ప్రకారము చర్య తీసుకొనబడును

© 2023 Venkatrama & Co., Official Permission Website - https://venkatramacalendar.com

# వేంకట్రామ అండ్ కో.,

Sri Sobhakritu Nama Samvatsaram

## Telugu Rasi Phalalu 2023-2024



## కన్యారాశి

ఉత్త 2,3,4 పా, హస్త 1,2,3,4 పా,
చిత్త 1,2పా

ఆదాయం :- 2, వ్యయం :- 11,
రాజపూజ్యం :- 4 అవమానం:- 7.

ఈ సంవత్సరం ఈ రాశివారికి శుభాశుభ మిశ్రమముగా ఉంటుంది. ఆర్ధికముగా ఒడిదుడుకులు ఏర్పడ తాయి. బంధుమిత్రుల సహకారముతో ముఖ్యమైన పనులు పూర్తి చేస్తారు. కోర్టు వ్యవహారముల యందు అనుకూలముగా ఉన్నది. వృత్తి పనివారికి వ్యాపారస్తులకు సామాన్యముగా ఉంటుంది. తలపెట్టిన కార్యం నెరవేరుతుంది. శారీరక శ్రమ ఎక్కువగా ఉంటుంది. ధార్మిక,ఆధ్యాత్మిక కార్యక్రమముల యందు పాల్గొంటారు. రాజకీయ నాయకులకు శుభప్రదముగా నున్నది. వ్యవసాయదారులు సామాన్య ఫలితములను పొందుతారు. విద్యార్ధులు ఉన్నత చదువులను అభ్యసిస్తారు. కళాకారులకు తగిన ప్రోత్సాహము లభిస్తుంది. గతంలో ఆగిపోయిన పనులు పూర్తి చేస్తారు. దేవాలయ సందర్శనం చేస్తారు. శత్రువులపై విజయం సాధిస్తారు. పురోహితులకు వాస్తు పండితులకు సంఘము నందు గౌరవ మర్యాదలు కలుగుతాయి. కంప్యూటర్ రంగము వారు అభివృద్ధి చెందుతారు.

venkatramacalendar.com

అన్ని హక్కులు ప్రకాశకులవి. కాపీ చేసినవారిపై © యాక్ట్ ప్రకారము చర్య తీసుకొనబడును

© 2023 Venkatrama & Co., Official Permission Website - https://venkatramacalendar.com

# వేంకట్రామ అండ్ కో.,

Sri Sobhakritu Nama Samvatsaram

# Telugu Rasi Phalalu 2023-2024

## తులారాశి

చిత్త 3,4పా, స్వాతి 1,2,3,4 పా విశా 1,2,3 పా

**ఆదాయం :- 14, వ్యయం :- 11,**
**రాజపూజ్యం :- 7 అవమానం:- 7.**

ఈ సంవత్సరం ఈ రాశి వారికి యోగదాయకముగా ఉంటుంది. బంధుమిత్రుల సహకారముతో కుటుంబ ఆర్థిక సమస్యలు పరిష్కరించుకుంటారు. ప్రారంభించిన కార్యములు సంవత్సర ద్వితీయార్ధమున పూర్తి అవుతాయి. పుణ్యక్షేత్ర సందర్శనం చేస్తారు. ధనధాన్యవృద్ధి ఉంటుంది. విద్యార్ధులు మంచి ఫలితములను పొందుతారు. వ్యవసాయదారులు సామాన్య ఫలితములు పొందుతారు. కోర్టు వ్యవహారములు స్నేహితుల సహకారంతో పరిష్కరించుకుంటారు. రాజకీయ నాయకులు ప్రజలకు సేవ చేయుటచే ప్రజల నుండి మద్దతు లభిస్తుంది. ఉద్యోగము నందు పదోన్నతి లభిస్తుంది. గృహమున శుభ కార్యప్రయత్నాలు చేస్తారు. స్థిరాస్తుల విషయంలో జాగ్రత్తగా వ్యవహరించవలెను. వస్త్ర వ్యాపారస్తులు కొత్త పెట్టుడుల ద్వారా అధిక లాభాలను పొందుతారు. ఆరోగ్యము విషయంలో శ్రద్ధ వహించాలి. విద్యార్ధులు ఉన్నత విద్య కొరకు విదేశములకు వెళ్ళుదురు. గొప్ప వ్యక్తులతో పరిచయాలు ఏర్పడతాయి. అవసరమైన ధనం సంపాదిస్తారు. సినీ రంగము వారికి కళాకారులకు ప్రోత్సాహకరముగా ఉంటుంది.

venkatramacalendar.com

అన్ని హక్కులు ప్రకాశకులవి. కాపీ చేసినవారిపై © యాక్ట్ ప్రకారము చర్య తీసుకొనబడును

© 2023 Venkatrama & Co., Official Permission Website - https://venkatramacalendar.com

# వేంకట్రామ అండ్ కో.,

Sri Sobhakritu Nama Samvatsaram

# Telugu Rasi Phalalu 2023-2024

## వృశ్చికరాశి

విశా 4వ పా అనూ 1,2,3,4పా జ్యేష్ఠ 1,2,3,4 పా

**ఆదాయం :- 5, వ్యయం :- 5,**

**రాజపూజ్యం :- 3 అవమానం:- 3.**

ఈ సంవత్సరం ఈ రాశి వారికి సామాన్యముగా ఉన్నది. కుటుంబ ఆర్థిక పరిస్థితులు చికాకును కలిగి స్తాయి. నూతన వ్యాపారములను ప్రారంభిస్తారు. కిరాణా, వస్త్ర, సిమెంట్, వ్యాపారస్తులు లాభాలను పొందుతారు. సినీరంగము వారికి కళాకారులకు తగిన ప్రోత్సాహము లభించదు. బంధుమిత్రుల సమాగమము కలుగుతుంది. విద్యార్థులు ఇష్టపడి చదివి మంచి ఫలితాలను పొందుతారు. వాస్తు, పండితులకు, పురోహితులకు శుభాశుభ మిశ్రమముగా ఉ ంటుంది. రాజకీయ నాయకులు జాగ్రత్తగా మెలగవలెను. ఆరోగ్యము విషయంలో వైద్యుల సలహాలను పాటించవలెను. వ్యవసాయదారులకు రెండు పంటలు కలిసి వచ్చును. కంప్యూటర్ రంగము వారికి లాభదాయ కముగా ఉంటుంది. ఆధ్యాత్మిక కార్యక్రమములకు ధనం ఖర్చు చేస్తారు. కోర్టు వ్యవహారముల యందు ఆలస్యము కలుగుతుంది. సంఘము నందు గౌరవ మర్యాదలు తగ్గుతాయి. భాగస్వామ్య వ్యవహారములకు దూరముగా ఉండవలెను. ఆకస్మిక ప్రయాణములు చేయవలసి వచ్చును. వివాహాది శుభ కార్యక్రమములలో పాల్గొంటారు.

venkatramacalendar.com

అన్ని హక్కులు ప్రకాశకులవి. కాపీ చేసినవారిపై © యాక్ట్ ప్రకారము చర్య తీసుకొనబడును

© 2023 Venkatrama & Co., Official Permission Website - https://venkatramacalendar.com



## ధనస్సురాశి

మూల 1,2,3,4 పా, పూ.షాఢ 1,2,3,4 పా ఉ.షాఢ 1వ పా

ఆదాయం :- 8, వ్యయం :- 11,
రాజపూజ్యం :- 6 అవమానం:- 3.

ఈ సంవత్సరం ఈ రాశి వారికి శుభకరముగా ఉన్నది. అనుకున్న కార్యములు విజయవంతముగా పూర్తి చేస్తారు. ఆర్థిక పరిస్థితులు సంతృప్తికరముగా ఉంటాయి. సోదరులతో తగాదాలు ఏర్పడినను సమసిపోవును. దైవ సందర్శనం చేస్తారు. డాక్టర్లు, ఇంజనీర్లకు తగిన గుర్తింపు లభిస్తుంది. వ్యవసాయదారులు రెండు పంటల వలన మంచి లాభములు పొందుతారు. గృహమున వివాహాది శుభకార్యక్రమములు జరుగుతాయి. వృత్తి పనివారికి ధనాదాయం పెరుగుతుంది. కళాకారులు సినీ రంగము వారు ప్రభుత్వ సహకారము పొందలేరు. కుటుంబ సభ్యులతో ఆనందముగా గడుపుతారు. కోర్టు, స్థిరాస్తి వ్యవహారములు సానుకూలముగా పరిష్కారం అవుతాయి. రాజకీయ నాయకులకు సంతృప్తి కరముగా ఉంటుంది. పనులలో ఆటంకాలు ఏర్పడతాయి. కిరాణా వ్యాపారస్తులకు ఆదాయము అభివృద్ధి చెందుతుంది. చేతివృత్తుల వారికి అనుకూల పరిస్థితులు ఏర్పడతాయి. విద్యార్థులు పరీక్షలలో మంచి ఫలితములను సాధిస్తారు. ధనాదాయమునకు లోటుండదు. పురోహితులకు, వాస్తు పండితులకు శుభాశుభమిశ్రమముగా ఉన్నది. దీర్ఘకాలిక సమస్యలు తొలగిపోవును.

అన్ని హక్కులు ప్రకాశకులవి. కాపీ చేసినవారిపై © యాక్ట్ ప్రకారము చర్య తీసుకొనబడును

© 2023 Venkatrama & Co., Official Permission Website - https://venkatramacalendar.com

# వేంకట్రామ అండ్ కో.,

Sri Sobhakritu Nama Samvatsaram

# Telugu Rasi Phalalu 2023-2024

## మకరరాశి

ఉ.షాఢ 2,3,4 పా శ్రవ 1,2,3,4పా ధని 1,2 పా

ఆదాయం :- 11 వ్యయం :- 5,
రాజపూజ్యం :- 2 అవమానం:- 6.

ఈ రాశివారికి ఈ సంవత్సరము సంతృప్తికరముగా సాగును. నూతన ఆదాయ వనరుల వల్ల ఆర్థికాభివృద్ధి, శుభకార్యాచరణ పదిమందిలో మీకు ఒక గుర్తింపు చేయువృత్తి, ఉద్యోగ, వ్యాపారములలో రాణింపు తద్వారా గౌరవము, కీర్తి ప్రతిష్ఠలు పొందగలరు. నూతన వ్యవహారములు, లావాదేవీలు వీటి విషయంలో నిదానము, అప్రమత్తత అవసరము. ఆరోగ్యపరమైన ఇబ్బందుల వల్ల తీవ్ర వ్యాకులత పొందుదురు. వ్యవసాయదారులకు లాభకరముగా ఉండును. ఆర్థికపరమైన వ్యవహారములలో వ్యాపారాభివృద్ధి తద్వారా మంచి ఆదాయము కలుగును. కాలానుగుణమైన నూతన ప్రక్రియలతో అన్ని రకముల వ్యాపారస్తులు సంతృప్తికరమైన ఆదాయము పొందగలరు. కళారంగము వారికి ప్రోత్సాహకరముగా ఉండును. టెక్నికల్ రంగము అభివృద్ధి పథములో నడుచును. రాజకీయంలో ఉన్నవారు ప్రజల అవసరాలు, అభివృద్ధి గురించి పాటుపడవలసి ఉండును. విద్యార్థులు అనవసర ఆందోళనలకు లోను కాకుండా ధృఢచిత్తముతో కృషి చేసిన మంచి ఫలితము పొందగలరు.

venkatramacalendar.com

అన్ని హక్కులు ప్రకాశకులవి. కాపీ చేసినవారిపై © యాక్ట్ ప్రకారము చర్య తీసుకొనబడును

© 2023 Venkatrama & Co., Official Permission Website - https://venkatramacalendar.com



## కుంభరాశి

ధని 3,4పా శత 1,2,3,4 పా పూ.భాద్ర 1,2,3 పా

**ఆదాయం :- 11, వ్యయం :- 5,**
**రాజపూజ్యం :- 5 అవమానం:- 6.**

ఈ సంవత్సరము ఈ రాశి వారు సామాన్య ఫలితములు పొందుదురు. తలపెట్టిన పనులు చాలా ఆలస్యముగా ఫలించును. ఆర్ధిక వ్యవహారములలో మెరుగుదల ఉండును. బంధుమిత్రుల సహకారముతో పనులు కొంతవరకు సానుకూలముగా ఉండును. అనుభవజ్ఞుల సలహాలు తీసికొని సక్రమమైన నిర్ణయములు చేయవలెను. వృత్తి, ఉద్యోగ, వ్యాపారాలలో చికాకులు ఉన్నను నిబ్బరముతో వ్యవహరింతురు. ఆర్ధిక సమస్యల వలన అశాంతికి లోనగుదురు. లావాదేవీలు, స్థిరాస్తుల వ్యవహారములలో తొందరపాటు చర్యలు వల్ల కష్టనష్టములు కల్గును. వ్యవసాయదారులకు ఫలితము సామాన్యముగా ఉండును. టెక్నికల్ రంగము వారికి రాణింపు ఉండును. దూరదేశాటనము చేయు అవకాశము రాగలదు. స్వతంత్ర వృత్తుల వారందరూ సామాన్యమైన ఆదాయము కల్గి ఉందురు. ఆరోగ్య విషయములందు జాగ్రత్త తీసికొనవలెను. విద్యార్ధులు కఠిన శ్రమ చేయవలసి ఉన్నది. రాజకీయ రంగము వారు పదవులు పదిలపరచుకొనుటకు విశేష ప్రయత్నములు చేయుదురు. కళాకారులకు తగిన గౌరవము గుర్తింపు లేక ఆదాయ పరముగా ఇబ్బంది లేర్పడును.

అన్ని హక్కులు ప్రకాశకులవి. కాపీ చేసినవారిపై © యాక్ట్ ప్రకారము చర్య తీసుకొనబడును

© 2023 Venkatrama & Co., Official Permission Website - https://venkatramacalendar.com

# వేంకట్రామ అండ్ కో.,

Sri Sobhakritu Nama Samvatsaram

## Telugu Rasi Phalalu 2023-2024

## మీనరాశి

పూ.భాద్ర 4వ పా,ఉ.భాద్ర 1,2,3,4 పా,
రేవ 1,2,3,4 పా

**ఆదాయం :- 8 , వ్యయం :-11,**
**రాజపూజ్యం :- 1 అవమానం:-2**

ఈ సంవత్సరము ఈ రాశి వారికి శుభాశుభ మిశ్రమంగా ఉండును. దీర్ఘకాలిక సమస్యలకు పరిష్కారం లభించును. సక్రమమైన ఆలోచనల వల్ల తలపెట్టిన పనులకు సానుకూల ఫలితము వచ్చును. వ్యవహారపరమైన విషయములందు చికాకులేర్పడి కష్టనష్టములకు లోనగుదురు. ఆత్మీయులతో మనస్పర్థల వల్ల మనోవేదన పొందుదురు. శారీరకముగా అనారోగ్యము లేర్పడి మనోవేదన పొందుదురు. వ్యవసాయదారుల కష్టము మంచి ఫలితమందించును. దీర్ఘకాలంగా నిలిచిపోయిన ఆర్థిక లావాదేవీలు పరిష్కారమగును. అన్ని రకముల వృత్తి, ఉద్యోగ, వ్యాపారముల వారు ఆర్థికాభివృద్ధి పొందుదురు. అన్ని రంగములలోని కళాకారులకు ప్రోత్సాహకరముగా ఉండును. టెక్నికల్ పరంగా అంత అనుకూలముగా లేదు. రాజకీయంగా అనుకూలమైన కాలము. సద్వినియోగం చేసుకోవలసి ఉంటుంది. విద్యార్థులు చేసిన కృషికి తగ్గ ఫలితము పొందుదురు.

venkatramacalendar.com

అన్ని హక్కులు ప్రకాశకులవి. కాపీ చేసినవారిపై © యాక్ట్ ప్రకారము చర్య తీసుకొనబడును